నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్పైన జర్నలిజం

గురువారం । తెలంగాణ
12 మార్చి 2026

పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి
3వ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్
ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు

సుల్తానాబాద్, మార్చి 11(నినాదం): గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ తల్లిని కోరారు.సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా జరిగాయి. బుధవారం మూడో వార్డు లోని ప్రతి ఇంటి నుండి బోనం తయారు చేసుకుని భక్తిశ్రద్ధలతో మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల్ల, యువకుల కేరింతల మధ్య బోనాలు ఆలయానికి తర లి వెళ్లాయి.అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, మొక్కులు సమర్పిం చారు. ఈ సంద ర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, పోచమ్మ తల్లి అ మ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని, ఆ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కొడాలి వెంకటేశ్వరరావు అభినందనలు

అశ్వాపురం, మార్చి 11 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ అంకిత్‌ను బుధవారం జిల్లా రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వరరావుతో పాటు పాల్వంచ రేషన్ డీలర్ నెమలిపురి రాజయ్యలిలి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన చైర్మన్ పెద్దింటి పద్మ

చెన్నూర్,మార్చి 11(నినాదం) చెన్నూర్ మున్సిపాలిటీలో ప్రజాపాలన - ప్రగతిప్రణాళికలో భాగంగా గురువారం చెన్నూర్‌లోని ఆం వార్డు పంచముఖి హనుమాన్ మినీ ట్యాంక్ బండ్ వద్ద మొక్కలు నాటిన మున్సిపాల్ కమిషనర్ , చైర్మన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్ వైస్ చైర్మన్ నాయకపు వినయ్ కుమార్ ఈ కార్యక్రమం,మున్సిపాలిటీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు సుశీల్ కుమార్ సలీం తదితరులు మున్సిపల్ సీబ్బంది పాల్గొన్నారు..

ఇద్దరు దొంగల దోస్తానా..
సిరిగిరికి వాణరాసే సేన
హాజీపూర్ కేంద్రంగా బియ్యం దందా
డీసీఎం వ్యాన్లతో నిత్యం రవాణా
అంతా తెలిసి అడ్డుకుంటలేరు సీఎం చెప్పినా కదులుతలేరు..!

మంచిర్యాల జిల్లా హాజీపూర్ కేంద్రంగా పేదల బియ్యం స్మగ్లింగ్‌కు గురవుతోంది. ప్రముఖంగా హాజీపూర్ కు చెందిన ఓ వ్యక్తి దీనికి ముఖ్యనాయకత్వం వహిస్తున్నట్లు తెలిసింది. ఈ దందా కోసం సమయానుకూలంగా ఎవరో ఒకరితో దోస్తీ కట్టి ఉద్దేశం నెరవేరగానే వదిలించుకోవటం ఇతనికి పరిపాటిగా మారింది. ఈ క్రమంలో సదరు స్మగ్లర్ తాజాగా మంచిర్యాల పట్టణానికి చెందిన మరో వ్యక్తితో దోస్తీ కట్టి ఈ రొంపిలోకి లాగినట్లు సమాచారం. ఇద్దరూ కలిసి నిత్యం రెండు నుండి మూడు వ్యాన్లు ఊరు దాటిస్తున్నట్లు ఇటీవలి పరిస్థితులు సాక్ష్యాత్కరిస్తున్నాయి.

– మంచిర్యాల ప్రతినిధి, మార్చి 11(నినాదం)

రాయికల్‌లో స్టేట్ సివిల్ టాస్క్ ఫోర్స్‌కు చిక్కిన డీసీఎం

మూడు రోజుల క్రితమే ఓ డీసీఎం..?

కాగా మూడు రోజుల క్రితం జగిత్యాల జిల్లా రాయికల్ లో స్టేట్ సివిల్ టాస్కు ఫోర్స్ బృందం 130 క్వింటాళ్ల రేషన్ బియ్యం గల ఓ డీసీఎం వ్యాను ను పట్టుకున్నారు.కాగా సదరు ఆ వ్యాను ఈ జోగీ బ్రదర్స్ దే ననే వ్యాఖ్యానాలు వ్యక్తమవుతున్నాయి. హాజీపూర్ నుండి బయలుదేరిన వాహనం రాయికల్ మీదుగా మెట్ పల్లిలోని ఓ మిల్లుకు వెళ్తున్నట్లు తెలిసింది. అనూహ్యంగా సదరు వాహనం పట్టుబడటంతో ఈ ఇద్దరు జగత్ జంత్రీలు స్కెచ్ మార్చి అంతా మేనేజ్ చేసినట్లు సమాచారం.

అందరినీ మేనేజ్ చేస్తున్నాం ఆపేదెవరు..?

పరిస్థితులు మారాయి.సీఎం లెవల్లో దృష్టి పెట్టారని ఎవరో హెచ్చరిస్తే, ఆ...లోకల్ లో అందరినీ మేనేజ్ చేస్తున్నాం ఇక ఆపేదెవరని సదరు జోగీ బ్రదర్స్ బాహాటంగానే చెబుతున్నారట.ఎంత లొంగితే అధికారులు వీరికి అంత అలుసైఉంటారని స్థానికులు ముక్కున వేళేసుకుంటున్నారు. సీఎంఆర్ల రికవరీ,పీడీఎస్ అక్రమ రవాణా కట్టడియే లక్ష్యంగా తీసుకున్న సీఎం నిర్ణయం నీరుగారటం తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇక అధికారులను జేబుదోస్తులుగా మార్చుకుని ఈ జోగీ బ్రదర్స్ ఒకింత సమాంతర వ్యవస్తనే నడుపుతున్నారని పలువురు అంటున్నారు.



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలి
కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి రూరల్,మార్చి 11(నినాదం): ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన,ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం రంగపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశము పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ, కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంత్రి వడ్డూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు జూన్ 12 వరకు జరిగే 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటూ క్షేత్రస్థాయి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించే దిశగా కృషి చేయాలని, ప్రజాప్రతినిధులు అధికారుల తో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.మార్చి15 లోపు వివిధ శాఖలలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న ఫైల్స్ పరిష్కారం కోసం చర్యలు చేపట్ట మన్నారు. జిల్లాలో దాదాపు రూ.,6 లక్షల 80 వేల జనాభాకు రేషన్ బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తుందని,అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యాయని తెలిపారు.నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగిస్తున్నామని,మీ-సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి రేషన్ కార్డులు జారీ చేయను న్నట్లు తెలిపారు.ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధు లకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని,ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఇండ్ల పై సోలార్ ప్యానల్స్ ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని,ప్రజా

ప్రతినిధులు దీనిపై అవగాహన పెంచుకొని గ్రామ, పట్టణ స్థాయిలో దీనిని అమలు చేసేందుకు ప్రజలు ముందుకు వచ్చేలా ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం తగ్గుతుందని, మోతాదుకు మించి ఎరు వులు వాడకుండా తగ్గించేందుకు,ఎరువుల సరఫరా క్రమబద్ధీకరిం చేందుకు ప్రభుత్వం యూరియా సరఫరా కోసం యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు అవసరాలను మనం గుర్తించి దాని దిశగా కృషి చేయాలన్నారు.ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం 4 సంవత్సరాల వ్యవధిలో దాదాపు ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, అంతర్ పంటలతో కూడా రైతులకు ఆదాయం వస్తుందని, తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందన్నారు.ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.రాబోయే రబీసీజన్‌లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని, తేమ శాతం, నాణ్యతతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే ఆ రోజే కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయనున్నట్లు తెలిపారు. ప్యాక్స్ ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్,గోదాములు నిర్మిస్తున్నామని తెలిపారు. సుల్తానాబాద్ లో ఖేలో ఇండియా సెంటర్ నడుస్తుం దని,జాతీయ అంతర్జాతీయ క్రీడ పోటీలలో ఎంపికై పాల్గొనేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రీడాకారులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వం తరఫున సహాయం అందిం చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో ఎక్కడైనా అసైన్డ్ భూములలో విద్యుత్ మోటారు,కనెక్షన్ లేని ఎస్సి,ఎస్టీ రైతులు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వివిధ పథకాల క్రింద మంజూరు చేయగలుగుతామన్నారు.ప్రభుత్వ పరిధి లోని ఆసుప త్రులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజలు ఈ సేవలు మెరుగ్గా వినియోగించుకునేలా ప్రజాప్రతిని ధులు కృషి చేయాలన్నారు.14 నుంచి 15 సం,రాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సినేషన్ వేయడం వల్ల గర్భాశయం ద్వారా వచ్చే క్యాన్సర్ నివారించవచ్చని,బాలిక తల్లిదండ్రులకు అవగాహన కల్పించి టీకా వేయించుకునేలా చూడాలని కలెక్టర్ కోరారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్ట్ డాక్టర్లను షెడ్యూల్ ప్రకారం పంపి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

అడ్వాన్స్డ్ ట్రేడ్ సెంటర్ లలో ఆధునిక కోర్సులు ప్రవేశ పెట్టి విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వెంటనే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, టాటా సంస్థ వారి సహకారంతో ఈ సెంటర్లో నిర్వహిస్తున్నామని, మంథనిలో మరో ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.కెరియర్ ఆప్షన్ క్రింద మన యువత ఏ.టి.సీ సెంటర్లను సందర్శించేలా చూడాలన్నారు.అనంతరం టీజి ఐపాస్, టీ-ప్రైడ్,టీ- ఐడియా,పీఎం ఉపా ధి కల్పన పథకం, డీఈఈటీ వంటి వివిధ ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నిర్మల్ ప్రతినిధి, మార్చి 11.(నినాదం): నిర్మల్ జిల్లా వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన వర్దినేని శ్రీధర్ రావు ని బుధవారం నిర్మల్ పట్టణంలోని ఇంద్రనగర్ లో నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా శ్రీధర్ రావు ఎంపిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు. వెలమ సంఘం సంక్షేమానికి, అభివృద్ధికి విశేషంగా కృషిచేసి ఖ్యాతి గడించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ధర్మాజీ శ్రీనివాస్ , కడ్తాల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు ధర్మరాజు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామం సమీపంలో కొండచిలువ...
వెంటనే స్పందించిన సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి..!

పాలేరు మార్చి 11(నినాదం): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో వైకుంఠధామం సమీపంలో కొండచిలువ కనిపించిందని స్థానిక రైతులు, గొర్రెల కాపర్లు గ్రామపంచాయతీకి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటలక్ష్మి తక్షణమే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.అక్కడ పేరుకుపోయిన చెత్త, కంపలు,

జిల్లేడు చెట్లు, పొదలను జేసీబీ సహాయంతో తొలగించి ప్రదేశాన్ని పూర్తిగా శుభ్రం చేయించారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో స్థానికులు సర్పంచ్ శీలం వెంకటలక్ష్మిని అభినందించారు.గ్రామంలో పరిశుభ్రతతో పాటు ప్రజల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తూ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.

10తరగతి విద్యార్థులకు
ఎగ్జామ్ కిట్ అందజేత.
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనందిస్తాం. బి ఆర్ ఎస్ నేతలు.

కుత్బుల్లాపూర్, మార్చి 11 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదో తరగతి చదువుతూ మార్చి 14 నుండి జరగబోయే వార్షిక పరీక్షలకు హాజరవుతున్న 80 మంది విద్యార్థులకు గాజులరామారం డివిజన్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు అడ్వకేట్ కమలాకర్ పరుష శ్రీనివాస్ యాదవ్ సురేష్ డి లక్ష్మణ్ లు విద్యార్థులు పరీక్ష రాయడానికి కావలసిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అన్ని విధాల అభివృద్ధికి హితోధికంగా కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేయూత అందించుటకు ఎప్పుడు ముందుంటామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కమలాకర్ అడ్వకేట్, శ్రీనివాస్ యాదవ్, వీరయ్య చౌదరి, దాసారం లక్ష్మణ్, సురేష్, నర్సింగ్ రావు, మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జనగణన నిర్వహణ
సమర్థవంతంగా చేపట్టాలే...
– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం): రాబోయే 2027 జనగణన నిర్వహణకు సంబంధించి అధికారులు సమర్థంగా పనిచేయాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచిం చారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, విద్యాశాఖల అధికారులతో గణన ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణన రెండు దశల్లో నిర్వహిం చబడుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ హౌసింగ్ సెన్సస్ ఉంటుందని తెలిపారు. ఈ దశలో సర్వే ఎన్యూమరే టర్లు ఇంటింటికి వెళ్లిగృహాల వివరాలు సేకరిస్తారని స్పష్టం చేశారు. వాటిలో గృహ పరిస్థితులు,అందుబాటులో ఉన్న సౌక ర్యాలు, కుటుంబాల ఆస్తుల సమాచారం నమోదు చేస్తారని అన్నారు. ఈ వివరాలు రెండో దశ జనగణనకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడతాయన్నారు. ఈ దశలో ఫీల్డ్ వర్క్‌తో పాటు 15 రోజుల స్వీయ నమోదుఅవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రెండో దశలో జనాభా గణన ఉంటుందని, ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటి నుండి ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారన్నారు.ఇందులో జనాభా గణాంకాలు, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వివరాలు, వలసలు,జననాల వివరాలు తదితర సమాచారం సేకరిస్తారని సూచించారు. ఫీల్డ్ వర్క్‌అనంతరం 5 రోజుల రివిజన్ రౌండ్ నిర్వహించి వివరాలను ధృవీకరించాలనిపేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సర్వేను పూర్తిగా డిజిటల్ విధానంలోనిర్వహిం చనున్నందున అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లేకుండాసమగ్రంగా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటినితప్పకుండా సర్వే చేసి ఎఫిషియెన్సీ అక్యురసీతో పని చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, సీపీఓ జవహర్, అన్ని మండలాల తహసీల్దార్లు,ఎంపిడిఓలు, మాస్టర్ ట్రైనర్లు, హోబాలాల్, సరళ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితానికి పదోతరగతి కీలక మలుపు...
– పాఠశాల హెచ్ఎం కే సాంబశివరావు

మహాముత్తారం, మార్చి 11(నినాదం): విద్యార్థుల జీవితానికి పదోతరగతి ఒక కీలక మలుపు అని పాఠశాల హెచ్ఎం కే.సాంబశివ రావు అన్నారు. మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలోపదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 10వ తరగతి విద్యార్థులతో 9వ తరగతి విద్యార్థులకు ఉన్న తీపి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు షేర్ చేసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన0 మాట్లాడుతూ మార్చి 14 నుండిజరుగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు అం దరూ హాజరై వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులు అందరూ తాము ఎంచుకున్న రంగంలో ఆరితేరి తమజీవితానికి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతై నా ఉందనిగుర్తు చేశారు. అదేవి ధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యతోనే సత్ప్రవర్తన అలవరుచుకొని జీవితాన్ని ఆనందమయంగా గడపాలని సూచించారు.అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో వీడ్కోలు సమావేశంముగిసింది. ఈ వీడ్కోలు సమావేశంలో కార్యదర్శి లక్ష్మి ప్రాథమిక పాఠశాలహెచ్ ఎం కే గీత రెడ్డి ఉపాధ్యాయ బృందం దాసరి రాజేంద్ర ప్రసాద్ ఏ అనిల్‌నాయక్ సక్కరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి సుంకు చంద్ర కళ పెనుకుల యాదగిరిగొంతి సుధాకర్ రెడ్డి పి వెంకటేష్ బోనాల వెంకటేష్ నాగరాజు సదయ్య రాజయ్యపాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు

అల్వాల్, మార్చి 11 (నినాదం) కానాజీ గూడా డైరీ ఫామ్ రోడ్లో వెలసినమరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఆయన మాట్లాడుతూ 5 ఏప్రిల్ ఆదివారం నుండి 7 ఏప్రిల్ మంగళవారం వరకుదశమవార్షిక బ్రహ్మోత్సవాలు జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ హోమాలలో పాల్గొని భక్తులు గోత్రనామాలతో పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు పాల్గొనె వారికి హోమ వస్త్రాలు మహా ప్రసాదాలు భోజన వసతులు కల్పించబడతాయని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని భక్తులను కోరారు

పబ్లిక్ టాయిలెట్ల వద్ద పారిశుధ్య పనులు చేపట్టిన అధికారులు

అమరచింత, మార్చి 11,(నినాదం): ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా 3,వ వార్డులో బుధవారం పబ్లిక్ టాయిలెట్లను మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పరిశీలించారు. పరిసర ప్రాంతాలలో పారిశుధ్ర పనులు చేపట్టారు. మిషన్ భగీరథ పంప్ హౌస్ నందు వాటర్ ప్యూరిటీ టెస్ట్ చేయించారు. ఉమెన్ ఫర్

స్ట్రీ కార్యక్రమం పంపు హౌస్ వద్ద నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ నదీమ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, జింక రవి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించిన మంత్రి

మంచిర్యాల, మార్చి 11(నినాదం): ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలు తెలియజేసే కీలక పాత్ర జర్నలిస్టులు పోషిస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టుల జిల్లా మహాస భల కరపత్రాలను బుధవారం మంచి ర్యాలలోని తన నివాసంలో ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా మంత్రి మాట్లా డుతూ దళిత గిరిజనుల అభివృద్ధి కొరకు, వారి హక్కులను కాపాడేందుకు, సామాజిక,ఆర్థిక రంగాలలో వారిని వృద్ధిలోనికి తీసుకొచ్చేందుకు దళిత జర్నలిస్టులు కృషి చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు చిత్రికలు టీవీ ఛానల్స్‌లలో కీలక పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కొండ శ్రీనివాస్, కె. ప్రేమ కుమార్, ఆవుల శ్రీధర్,తలారి సమ్మయ్య, బోగే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గురువారం। తెలంగాణ
12 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

ఇఫ్తార్ విందుతో ఐక్యత

అల్వాల్, మార్చి 11 (నినాదం) : రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొనిమచ్చ బొల్లారంలోని దర్గా హజ్రత్ సయ్యద్ సాదత్ అక్బర్ జా గూడ మచ్చ బొల్లారం దర్గాలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రభుత్వంచే ఈద్ కా తోఫా (బహుమతులు) అందజేశారు. ముఖ్య అతిథిగా అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బహుమతులను అందజేశారు.దర్గా చైర్మన్ సయ్యద్ అతిక్ పాష ఆధ్వర్యంలో సయ్యద్ తోఫిక్, బాబా సయ్యద్ ,ముదస్సర్, సయ్యద్ షఫిక్ ,సయ్యద్ అతిఫ్ స్థానిక నాయకులు డోలి రమేష్, పోచయ్య, అంజయ్య ,భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

కొల్చారం, మార్చి 11(నినాదం): మండల కేంద్రమైన కొల్చారంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసరించి " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొల్చారం నందు వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు1 డాక్టర్ శ్రేయ గైనకాలజిస్ట్,2. డాక్టర్ వైష్ణవి పిల్లల వైద్య నిపుణురాలు, డాక్టర్ రవళి కంటి నిపుణురాలు, డాక్టర్ వర్ష ఆర్థోపెడిక్, డాక్టర్ రాఘవేందర్ జనరల్ ఫిజీషియన్ , డాక్టర్ రాజశేఖర్ డెంటల్ విచ్చేసి మన ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వివిధ గ్రామాలను వచ్చిన ప్రజలను అందర్నీ పరీక్షించి అందించడం జరిగింది. ల్యాబ్ పరీక్షలు కూడా చేయించడం జరిగింది అదేవిధంగా ఎవరికైనా ఇంకా సమస్యలు ఉంటే జిహెచ్‌హెచ్‌కు రిఫరల్ చేయడం జరిగింది. ఈరోజు చూపించుకున్న పేషంట్ల సంఖ్య 215 మందిని చూడడం జరిగింది. అదేవిధంగా ఈరోజు క్యాంపును ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ గారు సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమేష్ , ఎస్ మదన్మోహన్ ఎం పి హెచ్ ఇ ఓ, సూపర్వైజర్స్ మార్తా,యేసుమని, శాంతి కుమార్, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు

కొడంగల్,నినాదం 11(నినాదం): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ ఏడాదిలో వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యం తో ముందుకెళ్లాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రాంతానికి, జన్మనిచ్చిన తల్లి తండ్రులకు,విద్య నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డి.సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తోఫా కిట్లను అందజేసిన కేఎం ప్రతాప్

కుత్బుల్లాపూర్, మార్చి 11 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో గల కుతుబ్ షాహి మసీద్ (అహ్లి సున్నత్వాల్ జమ్మత్) లో, రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్లను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ప్రతాప్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ముస్లిం సోదర, సోదరీమణు లకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుతుబ్షాహీ మసీద్ (అహ్లి సున్నత్వాల్ జమ్మత్) కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, ఉపాధ్యక్షులు మమ్మద్ ముజీబ్, సయ్యద్ షమీముల్లా, ప్రధాన కార్యదర్శి ఫారూఖ్ షేక్, కోశాధికారి మమ్మద్ రియాజ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ, మసీద్ కమిటీ సభ్యులు షేక్ రఫీ ఉల్లా, మమ్మద్ అహ్మద్, మహ్మద్ ఆసిఫ్, మమ్మద్ మెహమూద్, మమ్మద్ షాబాజ్, మహమ్మద్ ఫర్మాన్, ఎస్ఆర్. భాషా, మమ్మద్, పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రకాష్, గార శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్..

– జిల్లాలోనే పదవ తరగతి రిజల్ట్‌లో ఎల్లంపేట మొదటి స్థానంలో ఉండాలి..
శివాజీ యూత్ అసోసియేషన్ ఎల్లంపేట

డోర్నకల్ /మరిపెడ మార్చి 11(నినాదం): మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట ప్రభుత్వ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్,ఎగ్జామ్ ప్యాడ్స్ ఎల్లంపేట శివాజీ యూత్అ సోసియేషన్ వారు అందజేశారు.ప్రతి సంవత్సరం ప్రభుత్వ హైస్కూలలో పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా మా వంతు సహాయాన్ని అందజేశామని,ఈ సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జిల్లాలోనే ఎల్లంపేట పాఠశాలను ఉన్నత స్థాయికి చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు మానేపల్లి ఉమేష్ అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుర్రం రాకేష్, కొంపెల్లి నాగరాజు, పెదగండి సాయిబాబు,దిండిగాల సాయిబాబు దండే ఉమేష్,ఆవుల గోవర్ధన్, దండే బుచ్చిరాములు, కోనేటి సోమరాజు, పాటి యాకన్నా,ఊర్లుగొండ మహేష్ దండే బద్రి,అలవాల రమేష్ ,ఉపాధ్యాయుల బృందం మిగత సభ్యులు పాల్గొన్నారు.

తై బజార్ వేలానికి

మళ్లీ మోగనున్న గంట..!

కాంట్రాక్ట్ ముగింపుతో మున్సిపాలిటీ చర్యలు వేగం

మెట్‌పల్లి మార్చి,11 (నినాదం) మెట్ పల్లి పట్టణంలోని తై బజార్ ప్రస్తుత కాంట్రాక్ట్ ఈ నెల 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, వచ్చే 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త వేలాన్ని నిర్వహించేందుకు మున్సిపాలిటీ చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు మెట్ పల్లి మున్సిపాలిటీ అధికారులు పత్రికా ప్రకటనలో వెల్లడించారు.తై బజార్ వేలం మార్చి 17వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల వ్యక్తులు మార్చి 9 నుంచి మార్చి 13 వరకు సాయంత్రం 5 గంటలలోగా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగాన్ని సంప్రదించాలని అధికారులు పేర్కొన్నారు.

పేద ప్రజలకు భారాలు మోపడం సరికాదు

. . . పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా డిమాండ్

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 11 (నినాదం) : రెక్కాడితే కానీ డొక్క నిండని పేద ప్రజలపై భారాలు మోపడం సరికాదని ఐద్వా జిల్లా కార్యదర్శి బెజుగాం సుజాత అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని బుధవారం నాగారం గౌశాల వద్ద కట్టెల పోయి తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన దేశ ప్రధాని మహిళలందరికీ గొప్ప బహుమతి ఇచ్చారని, అదే గ్యాస్ ధర పెంచడమని అన్నారు. ఇప్పటికే చేసిన పనికి వేతనాలు లేక, చేతినిండా కూలి పని దొరకక మధ్యతరగతి కుటుంబాలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. యుద్దాల కారణంగా నిత్యవసర వంటగ్యాస్ ధరలు పెంచడం సరి కాదన్నరు. ఏం చేస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారం పడకుండా ఉంటుందో ఆలోచించి ప్రజల బారాన్ని తగ్గించే విధంగా కృషి చేయడం మానేసి, ఏం చేస్తే నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరగొట్టొచ్చని చూస్తున్నారని పేర్కొన్నారు. బడా పెట్టుబడిదారుల ఆదాయాలు పెంచే విధంగా లాభాలు వచ్చే విధంగా మన ప్రధాని కృషి చేస్తున్నారని, ఇప్పుడైనా పేద, మధ్యతరగతి మహిళలు ఆలోచించి పెంచిన గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలను తగ్గించడం కోసం ఐద్వా చేస్తున్న పోరాటాల్లో కలిసి రావాలన్నారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి, సంగీత, యశోద, స్థానికులు భారతమ్మ, విజయ, పంచు బాయ్, భాగ్య ,అనిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, మార్చి 11 (నినాదం) : ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలు మెరుగు పడేలా గ్రామాలు, పట్టణాల్లో నివసించే ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతి రోజూ అందించే త్రాగునీరు సురక్షితంగా ఉండేలా పూర్తిస్థాయిలో శుద్ధి చేసి సరఫరా చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, నీటి శుద్ధి కేంద్రం పనితీరును సమగ్రంగా కలెక్టర్ పరిశీలించారు.నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న నీటి నాణ్యత పరీక్షలను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. శుద్ధి ప్రక్రియలో పాటిస్తున్న విధానాలు, నీటి నిల్వ ట్యాంకులు, ఫిల్టరేషన్ వ్యవస్థ, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల సామర్థ్యం తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. నీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అందే త్రాగునీరు పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు అందించే త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ నిర్వహించే నీటి పరీక్షల నివేదికలను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని కలెక్టర్ సూచించారు. అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళి కలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసు కోవాలని అధికారులకు ఆదేశిం చారు. కల్వకుర్తిలోని 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజూ కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాల్లోని సుమారు 460 గ్రామాలకు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అహ్మద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఏఈ సంతోష్, తాహసిల్దార్ ఇతర అధికారులు సంబంధిత శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి వనరుల్లో బ్లీచింగ్ పౌడర్

నల్లబెల్లి, మార్చి 11 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని ప్రధాన వాటర్ ట్యాంక్‌ను శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేప ట్టిన 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామ పంచాయతీ అధికారులు తెలిపారు. గ్రామంలో తాగునీటి సరఫరా పరిశుభ్రంగా ఉండేలా వాటర్ ట్యాంక్‌ను పూర్తిగా శుభ్రపరిచి, శాని టేషన్ చర్యలు చేపట్టారు. అదే సమయంలో గ్రామంలో ఉన్న బోర్ బావులు ఇతర నీటి వనరుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి నీటిలో కలుషితాలు తొలగించే చర్యలు చేపట్టారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి ద్వారా వ్యాపిం చే వ్యాధులను నివారించడానికి ఈ చర్యలు ఉపయోగపడ తాయని అధికారులు పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందించడం గ్రామ పంచా యతీ ముఖ్య బాధ్యతగా భావిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తాగునీటిని పరిశు భ్రంగా,వినియోగించుకోవాలని, నీటి వనరులను కలుషి తం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ పంచా యతీ తరపున విజ్ఞప్తి చేశారు. అలాగే తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామ అభివృద్ధి ప్రజల ఆరోగ్య రక్షణకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులకు అండగా ఆర్యవైశ్య సంఘం

నేలపట్లలో సేవా కార్యక్రమం.. టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత..
అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు, మ్యాట్లు .. ఆర్యవైశ్య సంఘం సేవా స్ఫూర్తి..

పాలేరు మార్చి 11(నినాదం) : కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం ఉపయోగపడే పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు మరియు నేలపై కూర్చునేందుకు మ్యాట్లు అందజేశారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు మండల ఆర్య వైశ్య సంఘంమండల అధ్యక్షులు వేముల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. చిన్నారులు మరియు విద్యార్థుల అభివృద్ధి అకోసం ఆర్యవైశ్య సంఘం ఎప్పటికప్పుడు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని వారు పేర్కొన్నారు.ఈ

కార్యక్రమంలో కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం పెద్దలు, ఎంఈఓ రాయల వీరస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్,గ్రామ ప్రముఖులు మరియు సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి "జై వాసవి... జై జై వాసవి" అంటూ నినాదాలు చేశారు.

విద్యార్థులకు ప్యాడ్స్ పెన్సిల్స్ పెన్నులు పంపిణీ

పాలేరు,మార్చి 11(నినాదం): నేలకొండపల్లి మండలం చెరువు మాదారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 29 మంది పిల్లలకు ఫైనల్ ఎగ్జామ్స్ కావలసిన కిట్లు మోదుగు చిన్నపుల్లయ్య ట్రస్ట్ ద్వారా ఉచితంగా ప్యాడ్స్ పెన్సిల్స్ పెన్స్ మొదలగు వాటిని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఎస్‌టిఓ,టీజీవోజిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ.నేను కూడా ప్రైమరీ స్కూల్ ప్రాథమిక పాఠశాల, లాలాపురం, నందు, ఆరు నుండి పదవ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ పల్లిపాడునందు, ఇంటర్మీడియట్, జి.జె.సి వైరా నందు,డిగ్రీ ఎస్ ఆర్ డబి, జి.ఎన్.ఆర్,కాలేజ్ నందు,ఎంఏ ఉస్మానియా యూనివర్సిటీ నుండి బీఈడీ మహబూబ్ నగర్ గవర్నమెంట్ కాలేజీ నుంచి ఎం. ఫీల్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి చదవడం జరిగింది. తర్వాత కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో గ్రూప్ 2 ద్వారా సీనియర్ అకౌంటుగా డిటిఓ ఖమ్మం నందు 2007లో జాయిన్ అవ్వడం జరిగింది.ఈరోజున సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా డి,టి,వో ఖమ్మం నందు పని చేస్తున్నాను .ఇన్చార్జి ఎస్‌టివోగా నేలకొండపల్లి నందు పనిచేస్తున్నాను. ఇదంతా కూడా మా తల్లిదండ్రులు మోదుగు మరియమ్మ మోదుగు చిన్నపుల్లయ్య (లేటు) కష్టార్జితం వారికి అక్షర జ్ఞానం లేకపోయినా వారి పిల్లలను చదివించాలని ఒక ఆలోచన రావటం ఆ ఆలోచనలో భాగంగా నేను ఉన్నత స్థాయికి వెళ్లి ఉన్నత ఉద్యోగం చేయడం వారికి చదువు లేకపోయినప్పటికీ నన్ను ఉన్నత స్థాయికి తీసుకురావాలని వారు ఎంతో కృషి చేశారు. మా నాన్న ఉమ్మడి కుటుంబంలో జీతం చేసే కుటుంబాన్ని పోషించడానికి మూలస్థానం అయ్యాడు. నేను పుట్టిన తర్వాత జీతం మానేసి వ్యవసాయ కూలీగా మారి వ్యవసాయం ఆధారంతో మా కుటుంబ సభ్యులందరినీ చదివించడం జరిగింది. అలాగే మీరు కూడా ఉన్నత చదువులు చదివి మీ తల్లిదండ్రుల ఆశలను ఆశయాలను మీ లక్ష్యం వైపు వెళ్లాలని .ఇప్పు డు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుంది వాటన్నిటిని సద్వినియోగం చేసుకుని మీరు ఉన్నతమైన స్థానంలో సివిల్ సర్వీస్ లలో విజయం సాధించి.ఈదేశానికి మంచి సర్వీసులు అందించాలని మీ తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా ప్రయాణం చేయాలనివారికి తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో హెచ్ఎం. స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మహా సహచర ఉద్యోగ సిబ్బంది వై శ్రీనివాస్ రెడ్డి కే శ్రీనివాస్ రెడ్డి ఈ కార్య క్రమంలో భాగస్వాములు అవ్వడం జరిగింది అని అన్నారు.

డంపింగ్ యార్డ్.. డిఆర్‌సిసి సెంటర్‌ను పరిశీలించిన చైర్ పర్సన్.

మధిర, మార్చి 11 (నినాదం): బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడిపల్లి వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ డి ఆర్ సి సి సెంటర్ పరిసరాలను పరిశీలించిన చైర్ పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనా దనికుమార్, 6వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మీ తులసి, ఏడవ వార్డు కౌన్సిలర్ శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్. ఏజెన్సీకి ఇచ్చిన డి ఆర్ సి సి సెంటర్ వారు పట్టణంలో నుండి వచ్చే తడి పొడి చెత్తను వేరుచేసి పొడి చెత్తను మిషనరీ ద్వారా రీ–సైక్లింగ్ చేస్తారు

భూదాన్ భూములను పేదలకు పంచకుండా దోబూచులాడుతున్న రేవంత్ ప్రభుత్వం..!
తెలంగాణ జన సమితి నేత గోపగాని శంకర్రావు..!

పాలేరు మార్చి 11(నినాదం): పేద ప్రజలకు నివాస హక్కు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, భూదాన్ భూములను నిజంగా అర్హులైన పేదలకు కేటాయించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోని వెలుగు మట్ల ప్రాంతంలో భూదాన్ భూములపై పేదలు నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని ఆయన తీవ్రంగా విమర్శించారు.నేలకొండపల్లి భక్త రామదాసు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూదాన్ భూములుగా ఉన్న 62 ఎకరాల భూమి ప్రభుత్వానికి నేరుగా సంబంధం లేదని చట్టాలు, కోర్టులు పేర్కొన్నప్పటికీ పేదల ఇళ్లను కూల్చడం అర్థం కాని చర్యగా ఉందని అన్నారు. పేద ప్రజలు ఎన్నో కష్టాలు పడుతూ తమకు ఉన్న స్వల్ప వనరులతో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న సమయంలో వాటిని కూల్చి వేయడం మానవత్వానికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి పేద కుటుంబానికి కనీసం 100 గజాల స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి మరియు జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే వినతిపత్రం అందజేశామని తెలిపారు. ప్రస్తుతం 70 గజాల భూమి ఇవ్వడం సరిపోదని, ఆ స్థలంలో కుటుంబానికి అవసరమైన విధంగా ఇల్లు నిర్మించుకోవడం చాలా కష్టమని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా వెలుగు మట్లలో ఉన్న 62 ఎకరాల భూదాన్ భూమిని పేద ప్రజలకు కేటాయించాలని, ఈ విషయంలో ప్రభుత్వ జోక్యం లేకుండా సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని శంకర్రావు అన్నారు. హైదరాబాద్‌లో అమలవుతున్న హైడ్రా విధానం మాదిరిగానే ఖమ్మం జిల్లాలో కూడా పారదర్శకంగా వ్యవస్థ ఉండాలని పేద ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.అదేవిధంగా కొన్ని రాజకీయ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడా నికి సమగ్ర సర్వే నిర్వహించి జిల్లాలో ఉన్న మిగులు భూములను గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలా చేస్తే నిజంగా భూమిలేని పేదలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాస్ శ్రీను, మండల నాయకులు మండడి వెంకటేశ్వర రావు, వడ్లమూడి వెంకట్ రాములు, నామరపు అచ్చయ్య, బస్వరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సౌకర్యాలను కల్పించాలని బిజెపి నాయకుల నిరసన

మధిర, మార్చి 11 (నినాదం): మధిర నియోజకవర్గంలోని చింతకాని హాస్పిటల్కు ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని చింతకాని మండల బిజెపి అధ్యక్షుడు కొండ గోపి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. కొండ గోపి మాట్లాడుతూ పలుమార్లు వినతి పత్రం అందచేసిన కూడా ప్రభుత్వ యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోలేదని, అందుకే ధర్నా చేసి నిరసన తెలియజేశామని అన్నారు. ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు కు గురవుతున్నారని, సమస్యలను ఎదుర్కొంటున్నారని, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో చింతకాని మండల కేంద్రానికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించలేకపోతున్నారని, ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని లేకుంటే కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని తెలియజేయడం జరిగింది. మా నిరసనను పోలీసు యంత్రాంగం బలవంతంగా అడ్డుకున్నారని అన్నారు. కార్యక్రమంలో చింతకాని మండల ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, కోరిపల్లి శ్రీను, సిద్దార్థ, బక్క సత్యమూర్తి, సత్తెనపల్లి గోపి, గోపాల్ కృష్ణ, వేముల ఎల్లయ్య, దొడ్డ రామకృష్ణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షునిగా అయితు బాపు

– నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్



మల్హర్,మార్చి 11(నినాదం): తెలంగాణ రాష్ట్ర రజక సంఘం భూపా లపల్లి జిల్లా అధ్యక్షునిగా మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు అయితు బాపు నియామకం అయ్యారు. బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జిల్లా కమిటీల నియామకంలో బాగంగా తెలంగాణ రజక సంఘం వ్యవ స్థాపక రాష్ట్ర అధ్య క్షులు పూసాల సంపత్ రజక చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపన్న మాట్లా డుతూ జిల్లాలో రజక సంఘం గ్రామ, మండల కమిటీల నియామకం చేసి రజక సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో రజకులతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ కు, రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

గురువారం। తెలంగాణ
12 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

10 విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

ధర్మారం మార్చి 11 (నినాదం) : పదేళ్ల పాఠశాల ప్రయాణం వెలకట్టలేని స్నేహాలు కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఇప్పుడు ఆ పాఠశాల గడప దాటి వెళ్తున్నా మన బాధ మరో ఎత్తు వివరాలలోకి వెళితే మండలంలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది 9వ తరగతి విద్యార్థులు వీరికి ఏర్పాటుచేసిన ఈ వీడ్కోలు సమావేశం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాల తో అలరించారు .ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ తమ అనుబూతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు వీడ్కోలు అంటే విడిపోవడం కాదు కొత్త శిఖరాలను అధిరోహించేందుకు చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే వసంత ఉపాధ్యాయులు రాజకుమార్ దేవరాజు మహేందర్ శ్రీధర్ రెడ్డి అనురాధ వసంత జమున శ్రీవిద్య సౌజన్య రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

13న పొంగులేటి పర్యటనలు

జయప్రదం చేయండి

-మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, మార్చి 11(నినాదం): ఈనెల 13న కామేపల్లి మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం మరియు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం కు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ,రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వస్తున్న సందర్భంగా పండితాపురం పశువుల సంత నుండి పొంగులేటి శ్రీనన్న వెంట భారీ ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని, కావున పొంగులేటి అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా, కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యంగా ఖమ్మం జిల్లా కు ఎక్కువ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిన నేపథ్యంలో దాదాపు ఇప్పటికే 70% పైగా ఇండ్ల నిర్మాణం పూర్తయిందని, ఎక్కడ ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, నిర్వహిస్తున్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్నకు, ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేకోరం కనకయ్యకు దక్కుతుందని మల్లి బాబు యాదవ్ అన్నారు. కార్యక్రమంలో కొమనేపల్లి గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, వార్డు మెంబర్లు ధరావత లాలు నాయక్, ఎస్.కె రబ్బానీ పాషా మండల కాంగ్రెస్ నాయకులు గుగులోతు రవి, దేరంగుల తిరపయ్య మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

ఎర్రజొన్న రైతులకు అన్యాయం చేస్తున్న ఎర్ర జొన్న సిండికేట్ వ్యాపారులు...

ఆర్మూర్, మార్చి 11, (నినాదం) : ఎర్రజొన్న వ్యాపారులు సిండికేట్లుగా ఏర్పడి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని రైతు నాయకులు,వ్యాపారి యామాద్రి భాస్కర్ పేర్కొన్నారు. నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో బుధవారం రోజున ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.సీడ్ వ్యాపారులు సిండికేట్ గా మారడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని, జిల్లా స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిండికేట్ వ్యాపారంలో తనకు సైతం రావాలని ఒత్తిళ్ళు వచ్చా యని, అయినా తాను సిండికేట్ లోకి వెళ్ళలేదని రైతుల పక్షాన ఉన్నానని అన్నారు. బై బ్యాక్ ఒప్పందం ప్రకారం తాను రైతుల నుండి ఎర్రజొన్న కొనుగోలు చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా అధికారులు స్పందించి ప్రతి వ్యాపారి రైతులకు న్యాయం చేసే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో కృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

లలిత కళా సమితి 50 వసంతాల వేడుకలకు ఆహ్వానం ....

మెట్ పల్లి మార్చి, 11 (నినాదం) : పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ సమీపంలోని చావిడి చౌరస్తాలో ఈ నెల 14న శనివారం లలిత కళా సమితి మెట్ పల్లి ఆధ్వర్యంలో నిర్వహించే 50 వసంతాల ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని సమితి నాయకులు కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాలను సమితి అధ్యక్షులు గోదూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్ విడుదల చేశారు.జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్, మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి మాట్లాడుతూ పల్లె సంస్కృతిని ప్రతిబింబించే జానపద, సాంస్కృతిక కళారూపాలను ఒకే వేదికపై ప్రదర్శించే కళాజాతరగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా డప్పు దరువులు, కోలాటాలు, ఒగ్గుడోలు, గుస్సాడి నృత్యాలు, చిందు యక్షగానం, వీధి నాటకాలు, హరికథ, బుర్రకథ వంటి కళారూపాలు ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటగిరి చైతన్య, అందె మారుతి బాపూజీ, నంబి రాజేందర్ శర్మ, బండి రవి, మర్రి భాస్కర్, తుమ్మనపల్లి రాజు, శేఖర్, నవీన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడికి 20ఏళ్ల జైలు

అల్వాల్, మార్చి 11(నినాదం): మల్కాజిగిరి కమిషనరేట్ మేడ్చల్‌లో అత్యాచార , పోక్సో చట్టం కేసుల విచారణ, పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వెంకటేష్ నేడు కీలక తీర్పు వెలువరించారు. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 275/2024 (S.C. No. 417/2024) కేసులో ఈ తీర్పు ఇచ్చారు. ఈ కేసు ఐపిసి సెక్షన్లు 376(2)(d), 376(3) పోక్సో చట్టం 2012లోని సెక్షన్లు 9(f), 9(ఎ) తో/షి 10 కింద నమోదైంది. నేరస్థుడైన ఆర్.జి.నారాయణకు కోర్టు 20 ఏళ్ల జైలుతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది. బాధితురాలికి 2,00,000 పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రభాకర్ రెడ్డి ప్రాసిక్యూషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాహుల్ దేవ్ ఈ కేసు దర్యాప్తును చేపట్టగా, అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రశాంత్ పర్యవేక్షించారు.

విద్యాసంస్థ పరువు తీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించం

గురుకుల ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి: కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, మార్చి 11 (నినాదం) : కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణసాంఘిక సంక్షేమ, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.స్టోర్ లో సరుకులు చెక్ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు.విద్యార్థులతో ఆప్యాయంగాపలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగాఉందా అని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల సౌకర్యాలు, భౌతిక వసతులు, క్రమశిక్షణ మరియు నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గురుకులాల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి, విద్యార్థుల విద్యా అభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులు కలిగించకూడదని, సంస్థ, పాఠశాల పరువు తీసేలా లేదా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదు అని కలెక్టర్ హెచ్చరించారు. గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని తక్షణమే ఉన్నతాధికారులు, లేదా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్య, వ్యక్తిత్వ, నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని, గురుకులాల్లో క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు హితవు పలికారు.ఉపాధ్యాయుల అంతర్గత విభేదాల కారణంగా విద్యాసంస్థల పరువు తీయకూడదు అని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే విషయాలను ఎవ్వరూ కల్పించిన ఉపేక్షించబడును కలెక్టర్ స్పష్టం చేశారు.ఇటీవల కేజీబీవీ లో జరిగిన ఘటనలపై కొంతమందిని ఉద్యోగం నుండి శాశ్వతంగా టర్మినేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి తప్ప రోడ్డుపైకి విద్యార్థులను పంపడమేమిటని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు.సమస్యలు ఉంటే బయట పరిష్కరించుకోండి పాఠశాలలో సమస్యలు సృష్టించి విద్యార్థులకు ఆటంకం కలిగించొద్దని కలెక్టర్ ఆదేశించారు.ఇకపై ఇలాంటి విషయాలపై సహించబోమని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్నందున వారి విద్యాభ్యాసం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెల్దండ తహసీల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ఆకట్టుకునే ప్రజెంటేషన్ సిద్ధం చేయాలి

సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్ల శిక్షణకు అధికారులకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా దిశా నిర్దేశం

కరీంనగర్, మార్చి 11(నినాదం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు ఆకట్టుకునే విధంగా సమగ్ర ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 10 ప్రధాన అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, గ్రామ స్థాయి వరకు కార్యాచరణ ప్రణాళికను తీసుకెళ్లేలా వివరాలు అందించాలని సూచించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించనున్న సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సర్పంచులు, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ఆదాయ వనరుల పెంపు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ పథకాల వినియోగం, ఉపాధి హామీ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్యం, సంక్షేమం, పిల్లల భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, రైతులు--వ్యవసాయం, విద్య, యువత--క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళా శిశు సంక్షేమ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను స్లైడ్లు, వీడియోలతో సహా సమగ్రంగా వివరించాలని తెలిపారు. అలాగే వివిధ శాఖల విజయకథలు, ఆర్థికాభివృద్ధికి దోహదపడిన నమూనా కార్యక్రమాలను కూడా ప్రదర్శించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో నిలిచేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ తదితర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

మధుమేహం, రక్తపోటు ఉన్నవారు నిరంతర పరీక్షలు చేయించుకోవాలి
మెడికవర్ ఆసుపత్రి వైద్యులు , నెఫ్రాలజీ నిపుణుడు డాక్టర్ రామ్ చందర్

కరీంనగర్, మార్చి 11(నినాదం): కరీంనగర్‌లో ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారుతున్న జీవనశైలి, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల ప్రభావంతో కిడ్నీ సంబంధిత సమస్యలు పెరుగు తున్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. నెఫ్రాలజీ నిపుణుడు డాక్టర్ రామ్ చందర్ మాట్లాడుతూ, కిడ్నీలు శరీరంలో ముఖ్యమైన అవయవాలు కావడంతో వాటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు ఉన్నవారు నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తగినంత నీరు తాగడం, ఉప్పు, ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడం ద్వారా కిడ్నీ వ్యాధులను చాలావరకు నివారించ వచ్చన్నారు. కాళ్ల వాపు, అలసట, మూత్రంలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ కేంద్రాధిపతి గుర్రం కిరణ్ మాట్లాడుతూ, ప్రజల్లో కిడ్నీ వ్యాధులపై అవగాహన పెంపు ఎంతో అవసరమన్నారు. ముందస్తు పరీక్షలు, సరైన చికిత్సతో కిడ్నీ సమస్యలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రిలో ఆధునిక సాంకేతికతతో నిపుణుల బృందం కిడ్నీ సంబంధిత చికిత్సలను అందిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బ్రెయిన్ డెడ్ కావడంతో అవయవ దానం చేసిన కుటుంబ సభ్యులు

జమ్మికుంట, మార్చి 12 (నినాదం): హుజురాబాద్ పట్టణానికి చెందిన బొగ్గుల రాహుల్(28) అనే యువకుడు హైదరాబాద్ సోమాజిగూడలో రోడ్డు ప్రమాదంలో స్కూటీపై నుంచి కింద పడగా తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాహుల్ సోమాజి గూడ యశోద ఆసుపత్రిలో చికిత్సకు తరలిస్తున్న సమయంలో బ్రెయిన్‌డెడ్ కావడంతో మృతి చెందాడు. హుజురాబాద్ పట్టణంలోని వివేకానంద కాలనీకి చెందిన బొగ్గుల రాజేష్ అనురాధ దంపతుల చిన్న కుమారుడు రాహుల్. హైదరాబా దులోని టిసిఎస్‌లో ఉద్యోగం చేస్తూ శనివారం నైట్ షిఫ్ట్ చేసి డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు స్కూటీ అదుపు తప్పడంతో తలకు ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో మృతి చెందగా కుటుంబసభ్యులు జీవదాన్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ కు అవయవదానం చేశారు. తన కుమారుడి అవయవాలతో మరికొందరికి పునర్జన్మ నివ్వడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

కుటుంబ కలహాలుభరించలేక

యువకుడు ఆత్మహత్య

జమ్మికుంట, మార్చి 12 (నినాదం) : ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామానికి చెందిన బోయిని వెంకటేష్ (27) అనే యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుటుంబంలో నెలకొన్న సమస్యల వల్ల తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

భూపాలపల్లి జిల్లాలో నకిలీ డాక్టర్ క్లినిక్‌పై డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): భూపాలపల్లి జిల్లా చిట్యా ల మండలం జడలపేట గ్రామంలో నకిలీ వైద్యుడు నడుపుతున్న క్లినిక్‌పై మంగళవారం సాయంత్రం తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేశారు.ఈ దాడిలో యాంటీబయా టిక్స్, స్టెరాయిడ్స్ తో సహా సుమారు 50 రకాల మందులనుస్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు ?45,000 ఉంటుందని అధికారులుఅంచనా వేశారు.అర్హత లేని వ్యక్తులు యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ వంటి మందులనువిక్రయించడం ప్రజా రోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తుందని అధికారులు హెచ్చరించారు. ఈ ఘటనపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

పోడు భూమి సర్వేపై

సమాధానం చెప్పాలి...

ఎల్ హెచ్ పిస్ నాయకుల డిమాండ్.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): గత ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేసిన పోడు భూముల్లో గుట్టు చప్పుడుకాకుండా భూపాలపల్లి అటవీశాఖ అధికారి ఎందుకు సర్వే చేయిస్తున్నాడో సమాధానంచెప్పాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్‌సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన సంఘాలు గత 35 సంవత్సరాలుగా ఉద్యమించేసి సాధించుకున్న పోడుపట్టా భూముల్లో జిల్లాలో అటవీ శాఖ తొమ్మిది రేంజ్‌పరిధిలలో విస్తృతంగా అధికారులు సర్వేలు చేస్తుంటే భూపట్టదారులు భయాందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంరాష్ట్రవ్యాప్తంగా అటవీశాఖ, రెవెన్యూ శాఖ, గిరిజన శాఖ అధికారుల సమక్షంలో జాయింట్ సర్వే చేసి 3144 గిరిజన తండాల్లో, గూడాల్లో నాలుగు లక్షల ఐదు వేలఆరు వందల ఒక ఎకరాల భూమి జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ అటవీ శాఖ జిల్లాఅధికారి సంతకాలతో కూడిన పోడుభూమి పట్టా పంపిణీ జరిగిందని, ఈ భూమి పైహక్కులను ధిక్కరించి అటవీ శాఖ అధికారుల సర్వే ఏ ఉద్దేశంతో చేస్తున్నారోతెలుపాలని పేర్కొన్నారు. ఈ సర్వే వెనుక ప్రభుత్వం హస్తశీ ఉందా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందా తెలుపాలని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

మల్లాపూర్, మార్చి 11 (నినాదం): మల్లాపూర్ మండలం వి.వి రావుపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించడం ద్వారా మరింత మంది యువత సేవా కార్యక్రమాల వైపు ముందుకు వచ్చే అవకాశముందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి యువత కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల ద్వారానే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అలాగే మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువు కోసం వారి కుటుంబ సభ్యులు ఎంతో కష్టపడతారని పేర్కొన్నారు. ఆ కష్టాన్ని గుర్తించి విద్యార్థులు కష్టపడి చదివి అత్యున్నత మార్కులు సాధించాలని సూచించారు.

కోతుల బెడదకు సర్పంచ్ వినూత్న ప్రయత్నం

కోహెడ, మార్చి 09 (నినాదం) : సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో గత కొంతకాలంగా కోతుల బెడద తీవ్రంగా పెరిగింది. ఇళ్లపైకి ఎక్కి ఆహారం తీసుకోవడం, ప్రజలను భయపెట్టడం వంటి సంఘటనలు తరచుగా జరుగుతుండటంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య మరియు ఉప సర్పంచ్ బుచ్చి రెడ్డి వినూత్నంగా స్పందించారు. కోతులను తరిమికొట్టేందుకు వారు చింపాంజీ వేషాలు వేసుకుని గ్రామంలో తిరుగుతూ కోతులను బెదిరించే ప్రయత్నం చేశారు. ఈ చర్యతో కోతులు గ్రామం నుంచి దూరంగా వెళ్లేలా ప్రయత్నం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామంలో కోతుల సమస్య తగ్గేలా అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వడ్ల బోనస్ వెంటనే విడుదల చేయాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్

మహాముత్తారం, మార్చి 11(నినాదం): రైతులకు బోనస్, టీజీబీ బ్యాంకు ఖాతా కలిగిన రైతులకు వడ్ల బోనస్ వేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ మండిపడ్డారు. ఎలక్షన్ కోసం,రైతుల ఓట్ల కోసం తప్ప రైతుల సంక్షేమం ఈ ప్రభుత్వానికి పట్టదా అని ధ్వజమెత్తారు. టిజిబి బ్యాంకు ఖాతాలు కలిగిన రైతులకు బ్యాంకు సమస్య వల్ల అని కారణాలు చెప్పి వడ్ల బోనస్ వేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. మాటలతో మభ్యపెట్టడం తప్ప రైతులకి ఈ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు.ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాలు దగ్గరకు వచ్చినా రైతు భరోసా రెండు సార్లు వేసి చేతులు దులుపుకుందన్నారు.ఇప్పటికైనా రైతులకు రైతు భరోసా వడ్ల బోనస్ వేయాలని, లేకుంటే బీజేపీ మండలపార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు డా.రఫీ, మండల ఉపాధ్యక్షుడు లింగమల్ల సదువలి రావు, బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్ నాయక్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ముత్యాల రాజు, మండల కార్యదర్శులు అనిల్ రెడ్డి, కిశోర్.మండల ఉపాధ్యక్షుడు ఉదయ్, ప్రధాన కార్యదర్శి వంశీ నాయక్, వార్డు మెంబర్ పిల్లి రాజు, నాయకులురాజు, శ్రీశైలం, శ్రీరామ్, జవహర్, హరీష్ పాల్గొన్నారు.

భైంసా పట్టణంలో ఆధునిక 32 స్లైస్ సిటీ స్కాన్ సెంటర్ ప్రారంభం

నిర్మల్ ప్రతినిధి, (భైంసా) మార్చి 11.(నినాదం): భైంసా పట్టణంలో ఆధునిక వైద్య సేవలకు మరింత బలం చేకూర్చేలా కొత్తగా 32 స్లైస్ సీటీ స్కాన్ వ్యవస్థను ప్రారంభించారు. భైంసా సిటీ స్కాన్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో అప్‌గ్రేడ్ చేసిన సీటీ స్కాన్ సౌకర్యాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే 32 స్లైస్ సీటీ స్కాన్ యంత్రం ద్వారా తక్కువ సమయంలోనే ఖచ్చితమైన పరీక్షలు చేయగలరని తెలిపారు. ఇప్పటి వరకు పెద్ద నగరాలకు వెళ్లాల్సి వచ్చిన పలువురు రోగులకు ఇప్పుడుభైంసా పట్టణంలోనే మెరుగైన నిర్ధారణ సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఈ సౌకర్యం ద్వారా ప్రమాదాలు, మెదడు సంబంధిత సమస్యలు, అంతర్గత గాయాలు వంటి అనేక వ్యాధులను త్వరగా గుర్తించవచ్చని వైద్యులు పేర్కొన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, వైస్ చైర్మన్ మీర్జా ఇద్రిస్ బేగ్, డా. రామకృష్ణ గౌడ్, డా.దామోదర్ రెడ్డి, భైంసా డాక్టర్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
12 మార్చి 2026

కొండగట్టు ఆంజనేయస్వామి
మహాపాదయాత్రకు విస్తృత ఏర్పాట్లు

కరీంనగర్‌లో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

కార్యకర్తలు భారీగా పాల్గొనాలని పిలుపు

కరీంనగర్, మార్చి 11(నినాదం)

14వ తేదీన నిర్వహించనున్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీర్వాద మహా పాదయాత్రను విజయవంతం చేయడానికి కరీంనగర్ నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, నాయకులు గుగ్గిల రమేష్, ఓదేలు, వాసాల రమేష్, బీజేపీ కార్పొరేటర్లు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ విజయం సాధిస్తే కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి మహా పాదయాత్రగా వెళ్లి మొక్కు తీర్చుకుంటామని సంకల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సంకల్పాన్ని నెరవేర్చుకునే భాగంగా ఈ మహా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి ప్రారంభమయ్యే ఈ పాదయాత్ర కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలోని ప్రతి డివిజన్, ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు భారీగా పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. పాదయాత్రలో పాల్గొనే వారికి దారి పొడవునా తాగునీటి సౌకర్యం, గంగాధరలో భోజన ఏర్పాట్లు, కొండగట్టు వద్ద భోజన వసతి, తిరుగు ప్రయాణానికి బస్సుల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.జిల్లాలోని ప్రతి డివిజన్, గ్రామాల నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఆంజనేయస్వామిని దర్శించుకునేలా రేపు సాయంత్రం వరకు కార్యక్రమ ఏర్పాట్లు పూర్తి చేయాలని నాయకులకు పిలుపు నిచ్చారు.

ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

గద్వాల బ్యూరో మార్చి11(నినాదం)

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) గద్వాలలోని బీరెల్లి రహదారిలో ఉన్న బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన జోగులాంబ గద్వాల జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల సర్పంచులు, 4 మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా..
అభివృద్ధి శూన్యం

చింతపల్లి, మార్చి 11(నినాదం)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నాగాని అభివృద్ధి మాత్రం శూన్యమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు ముత్యాల సర్వయ్య తో పాటు పందలాది మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ పరిపాలన చేస్తోందని ఆయన ఆరోపించారు. ఎస్సీ డిక్లరేషన్ పేరిట దళితులకు 18శాతం రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని మోసం చేశారు. –చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10,000, ఇంటర్ పాస్ అయితే రూ. 25,000, డిగ్రీకి రూ. 50,000, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రైతులకు రుణమాఫీ సక్రమంగా చేయకపోవడమే కాకుండా, రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాలో జమ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. పెన్షన్ పెంచుతామని మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్య నాయక్ , వడ్త్య రమేష్ నాయక్, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల శిక్షణా కార్యక్రమం ఏర్పాట్ల పరిశీలన

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల బ్యూరో మార్చి 11 (నినాదం)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లాలోని సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులకు నిర్వహించు శిక్షణ కార్యక్రమానికి సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 12న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమ ఏర్పాట్లను బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. వేదిక అలంకరణ, సీటింగ్, ఎల్ఈడి తెరల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను జోడిస్తూ మహిళలు ఆర్థికంగా వ్యాపార అభివృద్ధిని సాధించాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, మార్చి 11 (నినాదం)

మహిళలు తమ ఆలోచన సృజనాత్మకతను జోడిస్తూ ఆకర్షణీయమైన ఉత్పత్తులను రూపొందించి ఆర్థికంగా మరింతగా అభివృద్ధి చెందాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. కల్వకుర్తి పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నిర్వహణ అమలుపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తో ఆరా తీశారు. మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వేస్ట్ మెటీరియల్‌ను వినియోగించి తయారు చేసిన వివిధ రకాల ఆకర్షణీయమైన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు వ్యర్థ పదార్థాలను వినూత్నంగా ఉపయోగించి తయారు చేసిన అలంకరణ వస్తువులు, గృహ వినియోగ వస్తువులు మరియు హస్తకళా ఉత్పత్తులను కలెక్టర్‌కు మహిళలు వివరించారు. ముఖ్యంగా పాత టైర్లను వినియోగించి ఆకర్షణీయమైన పూల కుండీలు తయారు చేయడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. రంగురంగులుగా అలంకరించి రూపొందించిన ఈ పూల కుండీలు పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంటి పరిసరాలను అందంగా తీర్చిదిద్దే విధంగా ఉన్నాయని కలెక్టర్ మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. మహిళల సృజనాత్మకతతో తయారైన ఈ వస్తువులను పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్ మహిళా సంఘాల సభ్యులను అభినందించారు. వ్యర్థ పదార్థాలను పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల స్వయం ఉపాధికి దోహదపడటమే కాకుండా సమాజంలో పర్యావరణంపై అవగాహన పెంచడానికి కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా వినియోగించి ఇలాంటి సృజనాత్మక ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కార్పొరేషన్ అహ్మద్ హుస్సేన్,సంబంధిత అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాసర రైల్వే స్టేషన్ వద్ద
బస్సును ఢీ కొట్టిన లారీ

నిర్మల్ ప్రతినిధి, (బాసర) మార్చి 11 (నినాదం):

ముధోల్ తాలూకాలోని బాసర మండల కేంద్రంలో బాసర రైల్వే స్టేషన్ ప్రధాన కూడలి, ఫ్లై ఓవర్ వద్ద బుధవారం మధ్యాహ్నం సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఇసుక రవాణా వాన చేసే టిప్పర్ తప్పుడు మార్గంలో వచ్చి బస్సును ఢీకొట్టడం జరిగింది . ఈ ప్రమాదం లో బస్సు ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో పాటు మొత్తం నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. సమాచారం తెలిసిన వెంటనే బాసర ఎస్సై నవనీత్ వెంటనే బాసర పోలీస్ సిబ్బంది స్పందించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్పీ నిర్మల్ గారి ఆదేశాల మేరకు ఏఎస్పీ నిర్మల్, సి.ఐ భైంసా ఆసుపత్రిని సందర్శించి గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఫ్లైఓవర్ ప్రాంతంలో వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని సూచించారు

సిర్పూర్ అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్సీ దండే విఠల్

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 11 (నినాదం)

సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ మాంతయ్యతో పాటు మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు మరియు ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌటాల , చింతలమానేపల్లి మండలాల నుంచి పార్టీ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కౌటాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నీకోడే గంగారాం పేరును డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మరియు ఎమ్మెల్సీ దండే విఠల్ ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మరియు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పార్టీకి కట్టుబడి పని చేయాలని, పార్టీకి ద్రోహం చేయడం అంటే కన్నతల్లికి ద్రోహం చేసినట్టేనని అన్నారు. పదవులు శాశ్వతం కావని, కానీ పదవిలో ఉన్నప్పుడు చేసిన సేవలు మాత్రం శాశ్వతంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ గర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, కౌటాల, చింతలమానేపల్లి మండలాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సర్పంచులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

డి సి సి నిర్మల్ జిల్లా అధ్యక్షులు

నిర్మల్ ప్రతినిధి, మార్చి 11 (నినాదం):

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్‌లోని మారుతి ఇన్ హోటల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన కౌన్సిలర్లకు సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు బొజ్జు పటేల్ తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ చంద్రశేఖర్ గౌడ్, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ అప్పాల కావ్య, వైస్ ఛైర్మన్ గణేష్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్షమాన్ అలీ , ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, అవేజ్ ,ఎంబడి రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

గంజాయి మత్తులో జీవితాన్ని నాశనం చేసుకుంటున్న యువత

తక్కువ సమయంలో అధిక డబ్బులు సంపాదించాలనే దురాశను యువత వదులుకోవాలి..

మరిపెడ లో పట్టుబడిన గంజాయి : సీఐ రాజ్ కుమార్ గౌడ్

డోర్నకల్ /మరిపెడ మార్చి 11(నినాదం)

నేటి యువత జల్సాలకు అలవాటు పడి, తప్పుడు మార్గంలో తక్కువ సమయంలో అధిక మొత్తం డబ్బు సంపాదించాలనే ఆశతో ప్రభుత్వం నిషేధించిన గంజాయి మహమ్మారి లో పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు మరిపెడ పోలీస్ స్టేషన్ లో సీఐ రాజ్ కుమార్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ...మరిపెడ రాజీవ్ సెంటర్ వద్ద నలుగురు వ్యక్తులు మరియు ఒక మైనర్ బాలుడు మొత్తం 5 గురు వ్యక్తులు విశాఖపట్నం ఆరకు నుండి అక్రమంగా గంజాయిని తీసుకొని రహస్యంగా గంజాయి ని అమ్ముదామని రాజీవ్ సెంటర్ లో తిరుగుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ హత్తిరాం ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది తో కలసి మరిపెడ ఎస్సై కోటేశ్వరరావు వారి సిబ్బంది తో కలసి వారిని పట్టుకొని అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి గంజాయిని మరియు ఒక ఎన్ ఎస్ 160 వైట్ కలర్ బైక్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ కేసు లోని నిందితులు మరిపెడ కు చెందిన లునావత్ ప్రవీణ్,బోడా కార్తీక్ ,బాణోత్ శివ మండలానికి చెందిన మూడు అభిషేక్ మరియు ఒక మైనర్ బాలుడు ఉన్నారన్నారు. మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ నిందితులను విచారించి,చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.మరిపేడ లో 8 కేజీల గంజాయి పట్టుబడింది. దాని విలువ సుమారు 4,20,000 ఉంటుంది.. ఈ సందర్భంగా సి.ఐ రాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. సమాజంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. గంజాయిని పట్టుకోవడంలో పాత్ర పోషించిన మరిపెడ సిబ్బంది ఉమ మహేశ్వర రావు ,సాయి కిరణ్ , నరేష్ ,శ్రీనివాస్,గణేష్ , నాగేశ్వరరావు ను సీఐ అభినందించారు..

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసిన కురవి పోలీసులు

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన కురవి పోలీసులు...కురవి మండల కేంద్రం సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై కనిపించిన ఇద్దరు వ్యక్తులు అదుపులోకి తీసుకొని విచారించగా... వారి వద్ద నుండి 1.5 కేజీ గంజాయి పట్టుబడింది సుమారుగా గంజాయి విలువ 75000 ఉంటుందని పోలీసులు తెలిపారు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కురవి ఎస్సై తెలిపారు...



గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ శాఖల ఉమ్మడి దాడులు

ప్రజలు నాటుసారా రహిత గ్రామాలుగా మార్చాలి: చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అల్లం గ్రామంలో బుధవారం పోలీస్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించాయి. గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాల్లో గడపగడపకూ తనిఖీలు చేపట్టిన అధికారులు, గుడుంబా తయారీ కేంద్రాలను ధ్వంసం చేశారు ఈ దాడుల్లో దాదాపు 1500 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే పారబోశారు. అలాగే నలుగురు మహిళల నుంచి 70 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ హరి వెల్లడించారు. కుటుంబాలు నాశనం కావొద్దు: ఈ సందర్భంగా చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ మాట్లాడుతూ.. గుడుంబా మహమ్మారి వల్ల ఎంతోమంది యువకులు వ్యసనపరులై ప్రాణాలు కోల్పోతున్నారని, దీనివల్ల పచ్చని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా, దానికి అవసరమైన ముడి సరుకులు సరఫరా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారీలో వాడే పాత్రలు, డ్రమ్ముల విక్రయాలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు గ్రామాల్లో అవగాహన పెరగాలి గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామ సర్పంచ్‌లు చొరవ చూపాలని, ప్రత్యేకంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గుడుంబా నిషేధ తీర్మానాలు చేయాలని సీఐ కోరారు. ప్రజలంతా పోలీసులకు సహకరించి గుడుంబా నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ సమ్మయ్య, కోటపల్లి ఎస్సై రాజశేఖర్, ఎక్సైజ్ ఎస్సై వెంకటరమణ మరియు ఉభయ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర రైస్ మిల్ యజమాని అరెస్టు

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 11 (నినాదం):

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ యజమాని వొజ్జల వెంకటేశ్వర్ (58) ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ప్రభుత్వానికి చెందిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన సి.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యాన్ని ఇవ్వకుండా దుర్వినియోగం చేసిన కేసులో ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే కౌటాల సీఐ సంతోష్ కుమార్ కథనం ప్రకారం మిల్లర్ వొజ్జల వెంకటేశ్వర్ తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ తో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం చేసుకొని రబీ 2022–23 మరియు రబీ 2023–24 సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ వడ్లను మిల్లింగ్ చేసి బియ్యంగా ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. అయితే ఆయన సుమారు 1353.700 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా దుర్వినియోగం చేసినట్లు విచారణలో బయటపడింది. ఫైన్ మరియు వడ్డీతో కలిపి సుమారు 1693 మెట్రిక్ టన్నుల వడ్లు, అంటే దాదాపు రూ.6.27 కోట్ల విలువైన ధాన్యం ప్రభుత్వానికి ఇవ్వకుండా అక్రమంగా వినియోగించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ఆ బియ్యాన్ని కరీంనగర్ ప్రాంతంలోని లిక్కర్ ఫ్యాక్టరీలు మరియు ఫీడ్ కంపెనీలకు విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ ఘటనపై సివిల్ సప్లయ్స్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి గౌరవ న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు కౌటాల సర్కిల్ ఇన్ స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

చేగుంట మండలానికి నిధులు మంజూరు

చేగుంట మార్చి 11 (నినాదం)

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం లోని అభివృద్ధి చేయడానికి చేగుంట పట్టణంలో ఉన్న సమస్యలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్న ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు పెండింగ్ పనులు చాలా ఉన్నాయని గల్లీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంటున్నారు వెంటనే సర్పంచ్ స్పందించి మేజర్ డ్రైనేజ్ లను వెంటనే తీసేసి పెద్దదిగా నిర్మించాలని వార్డు సభ్యులతో నిర్ణయం తీసుకొని ఎక్కడెక్కడ మేజర్ సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సూచిస్తున్నారు ప్రజలు సహకరించాలని కోరారు పెండింగ్ పనులను త్వరలోనే చేపడతామని అన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
12 మార్చి 2026

ఉపాధిహామీ పథకం నిర్వీర్యంపై దేశ వ్యాప్తంగా ఉద్యమం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

అమరచింత, మార్చి 11, (నినాదం):ఉపాధిహామీ పథకం పై కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. బుధవారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మండలం పామిరెడ్డి పల్లి లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పరిశీలించిన అనంతరం కూలిలతో మాట్లాడుతూ మహాత్మా జాతీయ ఉపాధి హామీ పతకం ను కేంద్రం లోని బీజేపీ పేరు వి బి జి రాంజీ పేరును మార్చుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టారు. 90%రాష్ట్రం 10%. నిధులను భరించే నిబంధన లను మార్చి కొత్త చట్టం తేవడం ద్వారా కేంద్రం 60%. రాష్ట్రశే 40%నిధులను భరించాలనే నిబంధనలతో రాష్ట్రాల ఆదాయం తగ్గుతున్న తరుణంలో ఈ విదంగా అదనంగా కేంద్రం బారాలు మోపడం సిగ్గు మాలిన చర్య గా అభివర్ణించారు. సంక్రాతి పండగ నుంచి కూలి పనులు చేస్తున్న కూలి డబ్బుల బకాయిలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కూలీలు తమతో ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. పని ప్రదేశాలలో కనీస వసతులు టెంట్ల సౌకర్యం ప్రాథమిక చికిత్స మంచినీటి సౌకర్యం లు లేవని ప్రతి గ్రామం లోపంచాయతీ కార్యదర్శి లు తాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ ఉన్న ఇక్కడ అటువంటి కనీస వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. కూలి 307కాకుండా 800ఇవ్వాలని డీమాండ్ చేశారు. ప్రతి ఏడాదికి 200రోజుల పనిదినాలు కల్పించాలని డీమాండ్ చేశారు.ఉపాధిపనికిఏడాదికి 2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పని ప్రదేశంలో రోజూ కూలీలకు ఓ ఆర్ యస్ ప్యాకేట్ లు అందించాలని సూచించారు. అలాగే పనిముట్లు తట్ట, పారా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు ఇవ్వాలని డీమాండ్ చేశారు. వామ పక్షాల మద్దతుతో వచ్చిన ఉపాధి పథకాన్ని బీజేపీ నిర్వీర్యం చేసేందుకు చేస్తుందన్నారు. దీన్ని నిరసిస్తూ ఈ నెల 20 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఉపాధి పై నిరసన లు ధర్నా లు కలెక్టర్ వద్ద ధర్నా లకు పిలుపు నిచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి, జబ్బార్. జిఎస్, గోపి, సీనియర్ నాయకులు ఎండి, మహ్మద్. బి .వెంకటేష్ అజయ్, రాఘవేంద్ర, బుచ్చన్న, శంకర్, రాజు, బిల్లా, విజయ్, అశోక్, అనంతమ్మ మన్నెమ్మ పాల్గొన్నారు.

సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్‌లకు సీఐ సూచనలు

వికారాబాద్, మార్చి 11(నినాదం): ప్రజల్లో శాంతి భద్రతలు కాపాడుటక తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా ఉండుటకు అన్ని సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ల యొక్క గ్రూప్ అడ్మిన్‌లకు మోమిన్ పేట సీ ఐ జి. వెంకట్ పలు సూచనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. గ్రూప్‌లో పంపే ప్రతి మెసేజ్, ఫోటో, వీడియో లేదా సమాచారాన్ని నిజమా కాదా అని ముందుగా ధృవీకరించుకోవాలి. ఫేక్ న్యూస్, రోమర్స్ నిషిత పరిశీలన లేని సమాచారం వంటి తప్పుడు సమాచారాన్ని గ్రూప్‌లో పోస్ట్ చేయకూడదు. మతం కులం రాజకీయాల ఆధారంగా ద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు వీడియోలు లేదా సందేశాలు షేర్ చేయకూడదన్నారు. ఏ వ్యక్తి, సమాజం లేదా వర్గాన్ని అవమానించేవి ఉద్రిక్తతలు సృష్టించే పోస్టులు పెట్టరాదన్నారు. అశ్లీల, అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలు, సందేశాలు గ్రూప్‌లో పోస్ట్ చేయకుండా నిరోధించాలని చెప్పారు. దేశ భద్రతకు హాని కలిగించేవి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేసే పోస్టులు పెట్టకూడదన్నారు. ప్రభుత్వ అధికారుల, ప్రజాప్రతినిధులపై మార్ఫ్ చేసిన ఫోటోలు, ఎడిట్ చేసిన వీడియోలు ద్వారా తప్పుడు సమాచారం ప్రచారం చేయరాదని అన్నారు. గ్రూప్‌లో ఎరైనా చట్ట విరుద్ధమైన సమాచారం, వీడియోలు, పోస్టులు పంపినట్లయితే వెంటనే వాటిని తొలగించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రూప్ సభ్యుల ద్వారా అనుమానాస్పద, చట్ట విరుద్ధ కార్యకలాపాలను ప్రోత్సహించే సందేశాలు పంపకుండా జాగ్రత్త పడాలన్నారు. గ్రూప్ అడ్మిన్‌లు తమ గ్రూప్‌లో జరిగే కార్యకలాపాలపై పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేయాలని చెప్పారు. గ్రూప్‌లో ఇతరులు చట్ట విరుద్ధమైన పోస్టులు పెట్టి, వాటిని అడ్మిన్ నిర్లక్ష్యం చేసినట్లయితే గ్రూప్ అడ్మిన్ బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. మత సామరస్యాన్ని భంగం కలిగించే, సామాజిక శాంతి భద్రతలకు భంగం కలిగించే పోస్టులు పెట్టడం కఠినంగా నిషేధమని అన్నారు. ఈ హెచ్చరిక పై సూచనలను ఉల్లంఘించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం, మత, కుల, రాజకీయ విద్వేషాన్ని రెచ్చగొట్టడం, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు ప్రోత్సహించడం జరిగితే సంబంధిత వ్యక్తులు గ్రూప్ అడ్మిన్‌లపై భారతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్, ఇన్ఫర్మేషన్ టెక్నాలాజీ యాక్టు ఐటి యాక్టు ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని సూచించారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

వనపర్తి ప్రతినిధి, మార్చి 11 (నినాదం)
వనపర్తి పట్టణంలోని శ్రీరామ థియేటర్ యజమాని ఎం.కృష్ణ కుమార్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి నిరంజన్ రెడ్డి మనో ధైర్యాన్ని ఇచ్చారు. వనపర్తి పట్టణంలోని 18 వ వార్డుకు చెందిన సాయిరామ్ మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని కల్పించారు. మాజీ మంత్రి వెంట వాకిటి శ్రీధర్, వేణు రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, వెంకట్ సాగర్, పరంజ్యోతి, కౌన్సిలర్స్ గంధం మధు, మురళి సాగర్, నాయకులు బండారు కృష్ణ, గంధం బాలపీరు, భాగ్యరాజ్, ఇమ్రాన్, డానియల్, కుమ్మరి సత్యం, చిట్యాల రాము, మంద రాము, కర్ణాకర్, రాజోలి నిరంజన్, ముని కుమార్, బాలయ్య, కుమార్, తోట శీను, బుచ్చి బాబు, కమ్మరి గోపి తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మిర్యాలగూడ మార్చి 11 (నినాదం) : దామరచర్ల మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వీర్లపాలెం లో విద్యార్థులు బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ పాత్రలను పోషించారు. కార్యక్రమం లో డి ఈ ఓ గా రేణుశ్రీ, మండల విద్యాధికారి గా కోటేశ్వరరావు హెడ్మాస్టర్ గా తేజస్విని తమ తమ విధులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదా, ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ నేనావత్ శ్రావణి, ఉపాధ్యాయ బృందం శంకర్, రాంప్రసాద్, జానయ్య, పాల్గొన్నారు.

శ్రీరామనవమి జాతరకు టెండర్ల ఆహ్వానం

మహదేవపూర్ మార్చి 11, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ ముందర గిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే శ్రీరామనవమి ఉత్సవాలలో దుకాణాలను నిర్వహించుకునేందుకు టెండర్లను ఆహ్వానించినట్లు ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26 నుండి 31 వ తారీకు వరకు జరిగే ఉత్సవాలకు సంబంధించి ఈనెల 13న గ్రామ పంచాయతీ ఆవరణలో టెండర్ల ప్రక్రియ నిర్వహిస్తామని కొబ్బరికాయలు పూజ సామాగ్రి, లడ్డు పులిహోర కు సంబంధించి ధరావత్తుగా 30వేల రూపాయలు, టెంట్ హౌస్ వంట పాత్రలు, లైటింగ్ సౌండ్ సిస్టం కోసం 2 వేల రూపాయల చొప్పున ధరావత్ సొమ్మును కట్టవలసి ఉంటుందని ఆయన వివరించారు. ఆసక్తి కలవారు టెండర్ ప్రక్రియలో పాల్గొనాలని సీల్డ్ మరియు బహిరంగ టెండర్లు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

నాటికలతో కలిగే ఆనందం వర్ణనాతీతం

మిర్యాలగూడ మార్చి 11 (నినాదం): జాతీయస్థాయిలో పద్య నాటక,సాంఘిక నాటిక, నందిని అవార్డ్స్ 2026 తో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే మిర్యాలగూడకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని పారిశ్రామికవేత్తలు రంగా రవికుమార్,రంగా శ్రీధర్ లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్,మిర్యాలగూడసాంస్కృతిక కళా కేంద్రం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు, నృత్యోత్సవాలు మూడవరోజు(బుధవారం) ప్రముఖ పారిశ్రామికవేత్తలు రంగా రవికుమార్, రంగా శ్రీధర్, లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. నాటక నాటికల పోటీల కోసం విశేషం కృషి చేస్తున్న తడకమళ్ళ రామచంద్రరావు, పులి కృష్ణమూర్తి శర్మ వంటి వారు చేస్తున్నటువంటి కృషిఅభినందనీయమన్నారు. ఈ కలలను నేటి తరానికి అందించాలంటే వారు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. తాము వ్యాపార రంగంలో ఎంత బిజీగా ఉన్నా ఈనాటికలు వల్ల కలిగే ఆనందం వర్ణనాతీతమన్నారు. ఈ నాటికలలో నటించే అదృష్టం మాకు లేకపోయిన నిర్వాహకులకు మీ మించి మేము ఇచ్చే సహాయం చాలా చిన్నదన్నారు. నాటికల అనంతరంనటీనటులకు.. నిర్వాహకులకు పారితోషికంతో పాటు షీల్డు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రదర్శించిన సాంఘిక నాటికలు పద్య నాటికలు "త్యాగశీలి దధీచి మహర్షి" పద్య నాటకం టి.బి.ఆర్. ఆర్ట్స్, హైద్రాబాద్,"భక్త ప్రహ్లాద" పద్య నాటిక నవకాంత్రి కల్చరల్ అసోసియేషన్, హైద్రాబాద్,"ఉరి" సాంఘిక నాటిక వెలగలేరు థియోటర్ ఆర్ట్స్, వెలగలేరు, "వేదాంతం" సాంఘిక నాటిక శ్రీ షిర్డిసాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్, అనకాపల్లి, "తితీక్ష" సాంఘిక నాటిక బి.వి.కె. క్రియేషన్స్, కాకినాడ వారి నాటక, నాటికలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, శ్రీమతి నాగమణి, ఉపేందర్, బాబురావు,వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు పెండింగ్ జీతాలను చెల్లించాలి

వికారాబాద్, మార్చి 11(నినాదం): జిల్లాలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు చెల్లించాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ విధులను బహిష్కరిస్తున్నట్లు బి ఆర్ టి యు . వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు టైగర్ కృష్ణయ్య తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం. బి.ఆర్.టి.యు అనుబంధం జిల్లా అధ్యక్షురాలు మంజుల కార్యదర్శి అనితలు డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలను చెల్లించే వరకు విధులు బహిష్కరిస్తున్నామని తెలియజేశారు, బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని పీహెచ్సీలల్లో , అలాగే, ప్రతి జిల్లా డి ఎం అండ్ డి హెచ్ వో కు వినతి పత్రాలు ఇవ్వాలనే పిలుపులో భాగంగా, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డిఎం అండ్ హెచ్ వో కార్యాలయ సూపరింటెండెంట్ ఎం నర్సింలు, నప్రీన్ సుల్తానా, డి పి హెచ్ ఎన్ దీపారాణి . గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు నెలకు 18000 రూపాయల వేతనం చెల్లిస్తామని, ప్రమాద బీమా పథకం వర్తింప జేస్తామని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి, అధికారం వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న, నేటికి వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. వెంటనే వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వాన్ని అడిగితే బడ్జెట్ లేదని నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్నట్లు విమర్శించారు. వేతనాలు లేకుండా ఆశా కార్యకర్తలు వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని పిల్లల ఫీజులు ఎలా కడతారని ,ఇంటి అద్దెలు ఎలా కడతారని, ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి, వారిని గుర్తించి, సక్రమంగా నెల నేల వేతనాలు ఇచ్చే వారని గుర్తు చేశారు ప్రస్తుతం సీ ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కార్మిక వర్గాన్ని, ఉద్యోగుల్ని, ఇచ్చిన మాట తప్పి ఘోరంగా మోసం చేస్తుందని, విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మిక వర్గానికి, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.పి హెచ్ సీలల్లో మెడికల్ ఆఫీసర్లు, నర్సులు, ఆశలపై వేధింపులు ఆపాలని, డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలు చెల్లించే వరకు ఆశా వర్కర్లు విధులు నిర్వహించాకూడదని, విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి, అనిత, జ్యోతి, బి.అనిత, అమృత, గంగమ్మ, అనసూయ, సునీత, వెంకటమ్మ, రంజిత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

పాలేరు, మార్చి 11(నినాదం): వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు .దోసపాటి కల్పనా అధ్యక్షతన జోన్ చైర్మన్ వి ఎన్. కేసీజీఫ్ నాగు బండి శ్రీనివాసరావు క్లబ్ విజిటింగ్ సందర్భంగా స్థానిక నేలకొండపల్లి హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు కిట్స్ అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేలకొండపల్లి ఎంఈఓ చలపతిరావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఇంటర్నేషనల్ కార్పొరేటు అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ వి ఎన్ గోల్డెన్ స్టార్ కేసీజీఫ్ రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ ఎగ్జామ్స్ కి మంచిగా ప్రిపేర్ అయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్ పొజిషన్లో ర్యాంకులు తెచ్చుకోవాలని స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి 10,000 సెకండ్ 5,000 3,000 వాసవి క్లబ్, బహుమతి ప్రధానం అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ మద్దినేని మహేష్,స్కూల్ హెడ్మాస్టర్ రమేష్ వార్డ్ మెంబర్స్ వంగవేటి పవన్, రాయపూడి రోహిత్, లింగం ఎలమంద,కొల్లి అన్నపూర్ణ, సింధు, ప్రమీల, భాను, ఈశ్వరి, రాంబాయి, వెంకటమ్మ, సుప్రజ, కోటేశ్వరరావు, వినోద్ ఆల్ వార్డ్ మెంబర్స్ మరియు క్లబ్ ఫస్ట్ ప్రెసిడెంట్స్ కొత్త కరుణ, అత్తులూరి నాగలక్ష్మి ,సుబ్బయ్య, దోసపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ దేవరశెట్టి స్రవంతి, ట్రెజరర్ దోసపాటి కళ్యాణి, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు క్లబ్ తరపున ధన్యవాదాలు తెలియజేసి శిరు సత్కారం చేసినారు ఒక మంచి కార్యక్రమం క్లబ్ తరపున చేసినందుకు డిస్టిక్ గవర్నర్ చారుగుల్ల శ్రీనివాసరావు,అభినందనలు తెలియజేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

• పాగర్తి సుధాకర్

పాలేరు, మార్చి 11(నినాదం): భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీతో పాటు చేర్వుమాదారం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి,అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గతంలో ఉన్న పల్లె దవాఖానను వాడుకోవడం చాలా,బాధాకరమని, ప్రభుత్వ స్థలాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్ల చిన్న చూపుచూస్తుందని,ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల నిర్లక్ష్యం ఉందనీ అర్థం అవుతుందని,చేర్వుమాదారం గ్రామ చుట్టు పక్కల ప్రాంతాల్లో ప్రజలు, పేదలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి తేవాలని కోరుకుంటున్నారని అన్నారు,ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని,లేని పక్షంలో పేద ప్రజల పట్ల ప్రత్యక్ష ఆందోళన చేస్తున్నామనీ అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవింద రావు, మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్ష వర్ధన్, కొదమగోండ్ల స్వామి దాస్, గెల్లా గిరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు

కమలాపూర్ మార్చి 11 (నినాదం): నేడు మహిళల సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు,విజ్ఞాన చైతన్యమే మహిళల సాధికారత అని కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన మహిళల కోసం పనిచేసే స్థానిక వ్యవస్థల సమన్వయం కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న సతీష్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కి,సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు,అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఆకాశమే హద్దుగా మహిళలు సామాజిక ,ఆర్థికం విజ్ఞాన పరంగా ముందడుగు వేశారనితెలిపారు.ప్రతి రంగంలో మహిళలు అసమాన ప్రతిభను కనబర్చి దీటుగా రాణిస్తున్నారని అన్నారు.మహిళల కు అండగా చట్టాలు,సంస్థ లు ఉన్నాయని తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహిళ లకు ఉచిత న్యాయ సహాయం అందించి,ఆమెకు చేయూత ను అందిస్తుందని అన్నారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోవాలని,వాటిని ఉపయోగించు కొని అభివృద్ధి చెందినప్పుడే సాధికారత సాధ్య మని తెలిపారు.సర్వోదయ సంస్థ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ వి ఇందిర మాట్లాడుతూ లింగ నిష్పత్తి లో తేడాకు లింగ వివక్ష కారణం అని,గ్రామాలలో మొదట ఆడపిల్ల పుట్టి,రెండవ సారి గర్భం అని తెలియగానే బయట స్కానింగ్ తీయించు కొని గర్భ విచ్ఛితి చేయించు కుంటున్నారు అని, అది నేర పూరిత చర్య అని అన్నారు. కుటుంబంలో చిన్నప్పటి నుండి పిల్లల అలవాట్లు,మాటలు పర్యవేక్షణ చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు,అంగన్వాడీ టీచర్లు , కార్తీక్ ఉపాధిహామీ పథకం ఏఇ,కమ్యూనిటీ లీడర్స్ ఓదెలు,సరిత,కళ్యాణి, ఈశ్వరి,సర్వోదయ సంస్థ అక్తర్, సుహాసిని , వి ఓ లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 11 (నినాదం): వనపర్తి పట్టణంలోని 21 వ వార్డు కు చెందిన బిఆర్ఎస్ నాయకుడు గంధం విజయ్ కాలుకు నరాల ఆపరేషన్ చేశారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. అదే వార్డుకు చెందిన పత్తి మన్యం ఆరోగ్యం బాలేదని తెలుసుకున్న ఆయన వారి నివాసానికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పరంజ్యోతి, రవి ప్రకాష్ రెడ్డి, వెంకట్ సాగర్, కౌన్సిలర్స్ గంధం మధు, మురళి సాగర్, నాయకులు బండారు కృష్ణ, గంధం బాల పీరు, ఇమ్రాన్, డానియల్, చిట్యాల రాము, మంద రాము, జి.బాలయ్య, ముని కుమార్, తోట శీను తదితరులు ఉన్నారు.

విద్యార్థి దశ నుండే లక్షణాలు కలిగి ఉండాలి

మిర్యాలగూడ మార్చి 11(నినాదం): విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, దానికోసం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాస్యా నాయక్ అన్నారు.బుధవారం ప్రాథమిక పాఠశాల ఎన్ఎస్పి క్యాంపు నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులుగవర్నర్ గా దిషిత సీయం గా సత్యం, విద్యాశాఖామంత్రి గా వైష్ణవి, ఆర్జెడి గా అమ్రీన్ ఫీరదోస్, కలెక్టర్ గా స్పందన, డీఈఓ గా ఆసియా, యంఈఓ గా పున్న హర్షిని, ప్రధానోపాధ్యాయులుగా సుహర్ష, టీచర్లు గా వివిధ పాత్రలు సమర్థవంతముగా నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, జానయ్య, లక్ష్మి నారాయణ, ఆదిలక్ష్మి,వెంకట లక్ష్మి, ఆఫిస్ సిబ్బంది బూలక్ష్మి, వాసు, వర్ష, మధారమ్మ, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.